ఏమిటిదంతా?

★

కాళీపట్నపు
రామారావు

తొలిసారి కళ్లు తెరిచాను.

యీవూరు పెద్దదే. సాయింత్రం మెయిన్ రోడ్డు మీద యెంతోమంది అగపడతారు: యీ కొస దగ్గా కొండనుండి ఆ కొస వాత్లేరువరకూ యీ వూరు పొడుగ్గా పెద్దదే.

కాని మద్రాస్ యింతకన్నా పెద్దదట. బొంబాయ్—బొంబాయ్ కన్నాకూడ పెద్దదట కలకత్తా యిరవై వొక్క లక్షలజనసంఖ్య. కలకత్తా యిక్కడికెంతదూరమో?

యిండియా వుత్తర దక్షణాలకు రెండువేల మైళ్ళట. యిక్కడికి మాఆఫీసు రెండు మైళ్ళు. రెండువేలమైళ్ళు దూరం. యెన్నాళ్లు ప్రయాణం చెయ్యాలో గంటకు ముప్పైమైళ్ల ట్రైనుస్పీడులో చాలాదూరం తూర్పు పడమరలకు రెండువేల అయిదువందల మైళ్ళు. జనసంఖ్య? ముప్పైయెనిమిదికోట్ల చిల్లర జనసంఖ్య ఒకటి రెండుమూడు... యెంతిసేపు లెక్కించాలి? చాలామంది,

అసలు మనుష్యులంతా యెంతమందో? పదహారువందల కోట్లు అబ్బ: ముప్పై యెనిమిదికోట్ల కన్నా ఎన్నిరెట్లక్కువ. యింత మందున్న భూమి, వైశాల్యం పందొమ్మిదికోట్ల డబ్బై లక్షల చదరపు మైళ్లు!

భూమికన్నా సూర్యుడు పదమూడు లక్షలరెట్లు పెద్దట. అంత చిన్నదిగా అగపడుతోంది యెన్ని మైళ్ల దూరమో. యీ సూర్యుడు చుట్టూభూమీ తది తరగ్రహాలు తుపాకీ గుండుకన్నా వేగంగా పరుగెత్తు తున్నాయిట.

యీవన్నీ కలసి వొక సూర్య ప్రపంచమైతే, ఆ అగపడే నక్షత్రాలన్నీ వొక్కొక్క సూర్య ప్రపంచంట.

యెంత పెద్దదీ జగత్!!!

పందొమ్మిది కోట్ల డబ్బై లక్షల చదరపుమైళ్ల వైశాల్యంగల యీ భూమిని రెప్పపాటులో పదిసార్లు చుట్టి రాగల వెలుతురు కిరణం జగత్ చుట్టి వచ్చేందుకు లక్ష సంవత్సరాలు తీసుకుంటుంది. యెంత విశాలమీ జగత్!!!!

యీ అసంఖ్యాకపు సూర్య ప్రపంచాలూ, వాటి ననుసరించి తిరిగే యిన్ని గ్రహాలూ, వొక్కొక్క గ్రహంలోనుండే కోటానుకోట్ల జీవులూ ఒక్కొక్క జీవిలోని ప్రతి అణువూ గతి తప్పకండా—లయ తప్పకండా—పరిపాలింబడు తున్నాయ్.

ఎంత గొప్ప శక్తి, అ పరిపాలించేది.

ఆ శక్తిలో—ఆ సృష్టిలో—

అసంఖ్యాకపు భాగమయిన అతి స్వల్ప సంఖ్యా జీవులయిన యీ భూమిమీది మానవుల్లో తెగలు, రాజ్యాలు రాజకీయాలు, కొట్లాటలు, పరిశోధనలు —ఆదర్శాలు, విలువలు, త్యాగాలు వుద్ధగణ, జైళ్లు శిక్షలు, కీర్తి, సభలు, సమావేశాలు, పత్రికలు, రచయితలు పాఠకులు— — — —

ఏమిటిదంతా? ? ? ?

షేలెట్ క్విక్‌రిట్

నిబ్బుకాగితానికి తాకగానే వ్రాయు స్వదేనిరాలలో ఇది శ్రేష్ఠమైనది. ఈ పేరు గ్యారంటీ సూచించును. పొంటన్ పెన్‌కు క్విక్‌రిట్ వాడుడు.

తయారుచేయువారు: షెలెట్ బ్రదర్సు
8, లక్ష్మదాస్ వీధి, వి. టి. మద్రాస్.